
వస్తు దూరం : దర్పణ ధృవం (P) నుండి వస్తువుకు గల దూరాన్ని వస్తు దూరం అంటారు. దీనిని u సూచిస్తారు..

ప్రతిబింబ దూరం : దర్పణ ధృవం (P) నుండి ప్రతిబింబానకు గల దూరాన్ని ప్రతిబింబ దూరం అంటారు. దీనిని v సూచిస్తారు..




## స్వీయ మదింపు

1..నాభ్యంతరానికి, వక్రతా వ్యాసార్థానికి మధ్య గల సంబంధాన్ని తెలుపండి.

2 .వస్తు దూరమని దేనిని అంటారు ?

3. ఒక కుంభాకార దర్పణం యొక్క నాభిని పటం ద్వారా చూపండి.

4. పుటాకార దర్పణం యొక్క నాభిని కనుక్కొనే ప్రయోగ విధానాన్ని రాయండి?

## బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు

5. ఒక గోళాకార దర్పణం యొక్క వక్రతా వ్యాసార్థం 30 cm. అయిన దాని వ్యాసార్థం విలువు... ..cm [ ]

A) 30. B) 15. C) 60. D) 20

6. ఒక పుటాకార దర్పణం పై నున్న ఎదేని బిందువు నుండి వక్రతా కేంద్రాన్ని కలిపే విధంగా గీసిన రేఖను ...... అంటారు.[ ]

A) లంబం
B) ప్రధానాక్షం
C) వక్రతా వ్యాసార్థం
D) నాభ్యంతరం

7. ప్రక్క పటలో ఉన్న తప్పులను గుర్తించండి. [ ]

A) P
B) C
C) F
D) B మరియు C



8. సూర్యుని నుండి వచ్చే సమాంతర కాంతి కిరణాలు పుటాకార దర్పణం పై పతనం చెంది పరావర్తనము అయిన తర్వాత కేంద్రీకరింప బడే బిందువు.... [ ]

A) వక్రతా కేంద్రం
B) నాభి
C) దర్పణ ధృవం
D) ఏదీకాదు.